మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
గురువారం , 15, అక్టోబర్ , 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## తెలంగాణలో కాంగ్రెస్ ఓటు చోరీ సభ
# సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?

- ●కాంగ్రెస్ గెలుపుపై సందేహమా?
- ●అధికారంలో ఉన్న చోట్ల ఎన్నికలపై సందేహాలతో సభలా?
- ●కాంగ్రెస్ గెలుపుపై బీఆర్ఎస్‌కూ డౌటే



**న్యూఢిల్లీ :** తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బిఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్నవినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది.

# విజయవాడలో జాతీయ సరస్ మేళా ప్రారంభం..
## స్టాల్స్‌ను సందర్శించిన రాష్ట్రపతి




**విజయవాడ, అక్టోబర్ 15:** నగరంలోని పున్నమి ఘాట్‌లో జాతీయ సరస్ మేళా ప్రారంభమైంది. గురువారం ఉదయం సరస్ మేళాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి డ్వాక్రా మహి ళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను రాష్ట్రపతి సంద ర్శించారు. మహిళల ప్రతిభ, మేధస్సును ప్రత్యే కంగా అభిన ందించారు. సరస్ మేళాలలో దాదాపు 650 స్టాల్స్‌లో హస్తకళలు, చేతి వృత్తుల ు, ఇతర కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమ ంలో కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. జాతీయ సరస్ మేళా – 2026 కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 31 వరకు దాదాపు 14 రోజుల పాటు జరగనుంది. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు దేశ, విదేశీ స్థాయిలో గుర్తింపు కల్పించే ఉద్దేశంతో సరస్ మేళాను ఏర్పాటు చేశారు. 'స్వయం ఏపీ' బ్రాండ్ పేరుతో డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాన్ని ఏపీ ప్రభుత్వం కల్పిస్తోంది. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనకు 650 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ దేశ రాజధాని ఢిల్లీలోనే సరస్ మేళా నిర్వహణ జరుగగా.. తొలిసారిగా ఏపీలో జాతీయ సరస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# పశుగ్రాసం కొరత రానియొద్దు



**హైదరాబాద్ :**ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని, అవసరమైతే జిల్లా కలెక్టర్లే వానాకాలం పశుగ్రాసాన్ని (గడ్డి) కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గత రబీ సీజన్‌లో దాదాపు 18 లక్షల ఎకరాల్లో రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టారని మంత్రి గుర్తు చేశారు. ఈ వానాకాలం కోతల తర్వాత పంట వ్యర్థాలను కాల్చకుండా, వాటిని పశుగ్రాసంగా వినియోగించుకునేలా రైతుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో చేనేత, జౌళి రంగాన్ని ఆధునిక సాంకేతికతో అనుసంధానిస్తూ, టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ హఠాత్ రాజీనామా
# మోదీ కేబినెట్ విస్తరణకు వేళాయెనా?



**ఢిల్లీ,** కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ హఠాత్తుగా తన కేంద్ర మంత్రి పదవితో పాటు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తమిళనాడులో భారతీయ జనతా పార్టీ మూలాలను క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు, పూర్తి సమయాన్ని పార్టీ ఆర్గనైజేషన్‌కు కేటాయించేందుకే తాను ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. ఒక సాధారణ రోజు కూలీల కుటుంబం నుంచి వచ్చిన తనలాంటి కార్యకర్తకు ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో చోటు కల్పించడం గొప్ప గౌరవమని, ఇకపై రాబోయే శాసనసభ ఎన్నికలే లక్ష్యంగా తమిళనాడు రాజకీయాలపై దృష్టసారిస్తానని ఎక్స్ వేదికగా మురుగన్ స్పష్టం చేశారు. మురుగన్ వైదొలగడం కేవలం ఒక వ్యక్తిగత రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, రాబోయే కొన్ని రోజుల్లో మోదీ 3.0 సర్కార్‌లో జరగబోయే అత్యంత భారీ మంత్రివర్గ విస్తరణ , మార్పు లకు ఇది ముందస్తు సంకేతమని దిల్లీ పొలిటికల్ సర్కిళ్లలో గట్టిగా వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పనితీ రును మరింత మెరుగుపరచడంతో పాటు, రాబోయే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ యంత్రా ంగాన్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా మోదీ–అమిత్ షాల ద్వయం వ్యూహాత్మకంగా ఈ పావులు కదుపుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేంద్ర మంత్రివర్గంలో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు ఈ కేబినెట్ మార్పుల ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

## కరెంట్ కోతలకు
# మీ వైఫల్యమే కారణం.



**హైదరాబాద్:**తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు.రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు.ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

# అబ్దుల్ కలాంకు ఘన నివాళి:
## స్ఫూర్తి శిఖరమన్న చంద్రబాబు, ఆదర్శమన్న పవన్ కల్యాణ్



**అమరావతి:**భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దు ల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయ నకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా దేశాభివృద్ధికి, సమాజానికి కలాం అందించిన అసమాన సేవలను వారు స్మరిం చుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలాంను "స్ఫూర్తి శిఖరం"గా అభివర్ణించారు. ఆయన ఒక అరుదైన వ్యక్తిత్వ మని, భారత అణు, సాంకేతిక రంగాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన దార్శనికుడని కొని యాడారు. కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని 'ఎక్స్' వేదికగా ఆయన పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సందేశంలో.. రామేశ్వరంలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, దేశం గర్వించే శాస్త్రవేత్తగా, "ప్రజా రాష్ట్రపతి"గా కలాం ఎదిగిన తీరును కొనియాడారు. ఎస్ఎల్ వీ–3, అగ్ని, పృథ్వి క్షిపణుల రూపకల్పన, పోఖ్రాన్–2 అణు పరీక్షలు, టెక్నాలజీ విజన్ 2020 వంటి కీలక ఘట్టాలలో ఆయన పోషించిన అద్వితీయ పాత్రను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సామాన్య నేపథ్యం ఉన్నత లక్ష్యాల సాధనకు అడ్డంకి కాదని కలాం జీవితం నిరూపిస్తుందన్నారు. శాస్త్రీయ దృక్ప థం, స్వయం సమృద్ధి, నిరంతర అభ్యాసం వంటి ఆయన ఆశయాలను ముం దుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## డిండికి నీటి తరలింపుపై
# వివాదం వద్దు




**నల్లగొండ:** డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల రిజర్వాయర్ నుంచి నీటి తరలించే పనులపై వివాదం సృష్టించవద్దని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కొందరు అధికారులు, ఇంజనీర్లు భావోద్వేగాలను రెచ్చగొట్టేలా పాలమూరుప్రాంతప్రజాప్రతినిధుల ను తప్పుదారి పట్టించడం సరికాదని హితవు పలికారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఏదుల రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేస్తున్న 8పంపులకు అదనంగా మరో పంపు అమర్చాలని, అందులో 7పంపుల ద్వారా పాలమూరు ఎత్తిపోతల పథకానికి 1.5 టీఎంసీల నీటిని తీసుకోవాలని అన్నారు. మిగతా 2పంపుల నుంచి డిండి ఎత్తిపోతలకు 0.5 టీఎంసీలు కేటాయించడం ద్వారా వివాదాలకు తావులేకుండా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిపాదిస్తున్న నార్లాపూర్ నుంచి నీటిని తీసుకునే పథకం చేపడితే రూ.15వేల కోట్ల అదనపు వ్యయంతో పాటు, అటవీ, పర్యావరణ అనుమతులు సాధ్యం కావని సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన - డాక్టర్ రాహుల్





**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగి కి నాణ్యమైన వైద్య సేవలు అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య ఓ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాహుల్ సూచించారు. బుధవారం చందూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన బాలికలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధక (హెచ్ పి వి) టీకాను తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం మందుల నిల్వలను, గడువు తేదీలను, పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట హెచ్ఈఈఓ అంజయ్య, రంజిత్, వైద్యాధికారి డాక్టర్ సంధ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉన్నారు

# రాంసాన్‌పల్లిలో ఘనంగా దుర్గాభవాని పూజా కార్యక్రమం

## పూజల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు

**మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 15 (రాంసాన్ పల్లి) జిల్లా ప్రతినిధి**







రాంసాన్‌పల్లి గ్రామంలో దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.
ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పండుగ హనుమంతు, ఉప సర్పంచ్ పృథ్వీరాజ్, మాజీ సర్పంచ్ సువర్ణ దామోదర్ రెడ్డి, కడారి జోగిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి ఆగమయ్య, మాందాపురం లక్ష్మీనారాయణ గౌడ్‌తో పాటు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# రెడ్డీకాలనీలో ఘనంగా గంగా హారతి కార్యక్రమం



**భూపాలపల్లి. మన ప్రజావాణి** :రెడ్డీకాలనీలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగా హారతి కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కీర్తి రెడ్డి గారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.
అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించిన దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులను ఆమె అభినందించారు.
ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చీర్ల అశోక్ రెడ్డి, హరీష్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ గారు, రూరల్ అధ్యక్షులు పులి గుజ్జుల రాజు , బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ గాలిఫ్ , బీజేవైఎం నాయకులు శివకుమార్ గారు, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లలిత త్రిపుర సుందరిగా దుర్గామాత



**పెద్ద శంకరంపేట మండలం:-(ప్రజావాణి)**
పెద్ద శంకరంపేట మండలం ముసా పేటలో కొలువుదీరిన దుర్గామాతకు ఐదవ రోజు లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని లలిత త్రిపుర సుందరి రూపంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు,దుర్గాభవాని యువసేన కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# లద్నూరులో ఘనంగా దుర్గమాత శోభ యాత్ర

## శోభ యాత్రకు వెల్లువెత్తిన భక్తుల సందడి

## గ్రామ ఉప సర్పంచ్ శివ కుమార్



**మద్దూరు అక్టోబర్ 15, ప్రజా వాణి,**
మండలంలోని లద్నూరు గ్రామంలో బీరప్ప యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గమాత శోభ యాత్ర ఉప సర్పంచ్ బెదద శివ కుమార్ నేతృత్వంలో బుదవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా భక్తులతో నిత్యం పూజలు అందుకున్న దుర్గామాత భక్తుల ఆటపాటల మధ్య ఘనంగా లద్నూరు గ్రామ పుర విధుల్లో శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.

# మహాచండీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు





**మన ప్రజావాణి మందమర్రి:-** పట్టణంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసా గుతుండగా, బుధవారం నాలుగవ రోజు అమ్మవారు మహాచండి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని రెండవ జోన్ లో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ కనకదుర్గ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా మండలి ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన చేసి, లోకకల్యాణం, కుటుంబాల సుఖసంతోషాలు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.పూజా కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి... ఎంపీడీవో సాయిలు.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి అక్టోబర్ 25**
కామారెడ్డి జిల్లా మద్నూర్ పెద్ద ఎక్లరా గ్రామంలో ఉపాధి హామీ పనులకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులపై అవగాహన పెంచుకొని, పనులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాయిలు గ్రామ సర్పంచ్ సోమవర్ మహేష్, ఏపీఓ, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎక్కడా పోటీ లేకుండా ఉండకూడదు ప్రతిచోట పోటీ చేయాలి : సజ్జల రామకృష్ణారెడ్డి

**ప్రజావాణి దినపత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు అత్యంత కీలక బాధ్యత తీసుకుని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలోనే ఉండి పార్టీ అభ్యర్థులకు అన్ని విధాలా అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు–కోఆర్డినేషన్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శులు–కోఆర్డినేషన్, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు, నామినేషన్లకు సంబంధించిన ప్రక్రియకు చాలా తక్కువ సమయం ఇస్తున్నారని సజ్జల అన్నారు. ఈ పరిస్థితుల్లో ఒక పని తర్వాత మరో పని చేసే అవకాశం లేకుండా, అభ్యర్థుల ఎంపిక, పత్రాల సిద్ధత, నామినేషన్లు, ప్రచారం అన్నీ సమాంతరంగా జరగాల్సి వస్తోందని చెప్పారు .పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పినట్లుగా, ఎక్కడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి లేకుండా పోటీ జరగకూడదని, ఏ స్థానం కూడా అన్‌కంటెస్టెడ్‌గా ఉండకూడదని సజ్జల స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సమయం తక్కువగా ఉన్నందున, కో–ఆర్డినేటర్లు వేగంగా నిర్ణ యాలు తీసుకోవాల్సి ఉంటుందని, ఆ ప్రక్రియ సక్రమంగా జరు గుతున్నదా లేదా అన్నది పరిశీలకులు నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు.

**అసెంబ్లీ పరిశీలకులే కీలక లింక్.**

అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎన్నికల పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉంటారని, అందువల్ల అసెంబ్లీ పరిశీలకులు కోఆర్డినేటర్–పార్లమెంట్ పరిశీలకుడు–రీజినల్ కోఆర్డినేటర్–జిల్లా అధ్యక్షుడు–కేంద్ర కార్యాలయం మధ్య కీలక అనుసంధానకర్తలుగా పనిచేయాలని చెప్పారు. ఎక్కడైనా సమన్వయ లోపం, అభ్యర్థుల ఎంపికలో సమస్య, ప్రచార లోపం, నామినేషన్ ఇబ్బందులు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని, అవసరమైతే పైస్థాయికి నివేదించాలని సూచించారుబి15 –20 రోజులు 24/7 ఫీల్డ్‌లో ఉండాలి.రోజులు పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో 24/7 అందుబాటులో ఉండటం తప్పనిసరి అని సజ్జల స్పష్టం చేశారు. “ఇది మీటింగ్‌లలో కూర్చొని ప్రోటోకాల్ ప్రకారం చేసే పని కాదు. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ప్రత్యక్షంగా ఉండాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. అభ్యర్థికి ‘మేమున్నాం’ అనే భరోసా కలిగించాలి” అని చెప్పారు. చిన్నపాటి అంతర్గత విభేదాల నుంచి, సీనియర్ నాయకులతో సమన్వయం, స్థానికంగా నాయకులను కలుపుకోవడం వరకు పరిశీలకులు చొరవ తీసుకోవాలని సూచించారు.అభ్యర్థులకు పూర్తి సపోర్టింగ్ సిస్టమ్‌కొత్తగా పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, నామినేషన్ విధానం, లీగల్ అంశాలు, మీడియా ప్రచారం, డిజిటల్ ప్రచారం గురించి పూర్తి అవగాహన ఉండకపోవచ్చని సజ్జల చెప్పారు. అందువల్ల వారు ప్రధానంగా ప్రజల్లో తిరిగి ప్రచారం చేయడంపై దృష్టి పెట్టేలా, మిగతా లీగల్, మీడియా, డిజిటల్, ఆర్గనైజేషనల్ పనులను పార్టీ వ్యవస్థ చూసుకుంటుందనే భరోసా ఇవ్వాలని సూచించారుబి .సర్టిఫికెట్లు ముందుగానే సిద్ధం చేయాలి కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ తదితర సర్టిఫికెట్ల విషయంలో ఆలస్యం జరిగే అవకాశం ఉందని సజ్జల హెచ్చరించారు. ఫైనల్ అయిన అభ్యర్థులు వెంటనే అవసరమైన పత్రాలకు దరఖాస్తు చేయాలని, 24 గంటల్లో సర్టిఫికెట్లు ఇవ్వాలని పార్టీ తరఫున ఇప్పటికే లేఖలు ఇచ్చామని తెలిపారు. ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత వివరాలను వెంటనే కేంద్ర కార్యాలయానికి పంపించాలని, అవసరమైతే కోర్టును ఆశ్రయించాలని సూచించారుబి .నామినేషన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోనివ్వకూడదు
నామినేషన్ ప్రక్రియలో ప్రత్యర్థులు లేదా అధికార యంత్రాంగం ఏవైనా అడ్డంకులు సృష్టిస్తే వాటిని వెంటనే గుర్తించి స్పందించాలని చెప్పారు. నామినేషన్ కేంద్రాల్లో ఉద్దేశపూర్వకంగా క్యూ సృష్టించడం, చివరి సమయంలో పత్రాలు తీసుకోకుండా చేయడం వంటి కొత్త ఎత్తుగడలు కూడా ఉండవచ్చని. అనుమానం వ్యక్తం చేశారు. అందువల్ల చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే నామినేషన్లు పూర్తి చేయాలని సూచించారుప్రతి ఘటనకు వీడియో ఆధారం ఉండాలిఎక్కడైనా నామినేషన్ అడ్డుకోవడం, పోలీసు జోక్యం, ప్రత్యర్థుల దౌర్జన్యం లేదా అధికారుల పక్షపాతం కనిపిస్తే వాటిని వీడియో రూపంలో రికార్డు చేయాలని సూచించారు.

# దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ చింత రాజు




**జనగామ జిల్లా ప్రతినిధి జె.ఉపేందర్, అక్టోబర్ 15(ప్రజావాణి):** జిల్లా లోని దేవరుప్పుల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) గా ఎస్ఐ చింత రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు సత్వర న్యాయం అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com